https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

ఆదివారం / ఏప్రిల్ 09 / 2023

https://vijayamdaily.com



# ఇల్లెందు బరిలో ‘యాకన్న’



- శీతక్క ఆశీస్సులు మెండుగా
- కీలక నేతలతో టచ్‌లో
- ఒక ప్రాణాన్ని కాపాడిన యువనేత
- అనేక సేవ కార్యక్రమాలతో ప్రజల్లోకి
- పార్టీ ఆశీర్వదిస్తే గెలిచితీరుతానుంటున్న యాకయ్య

వివరాలు 2లో..

ఇల్లెందు బరిలో నేనున్నానంటూ యువనేత రంగంలోకి వచ్చారు.. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో మమైకమవుతున్నారు.. పార్టీ పిలుపులో భాగంగా అనేక సేవ కార్యక్రమాలను చేస్తూనే పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నవుతున్నారు.. అవకాశం కోసం పట్టుదలగా పనిచేస్తున్నారు.. అధినేత ఆశీస్సుల కోసం.. సీతక్క ఆశీర్వాదంతో అడుగులేస్తున్నాడు.. పార్టీ ఆశీర్వదిస్తే గెలిచి వస్తానంటున్న యువనేత ‘యాకయ్య’ పై ‘విజయం’ ప్రతినిధి ప్రత్యేక స్టోరీ





## మాటల మరాఠీ కేసీఆర్..!

- మీ కథేంది... మీ చరిత్రేంది... గూడెం సమ్మేళనంలో చెప్తా...
- మూడోసారి కూడా తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ కలలు కంటుంది
- ఆ కలలు కల్లాలుగా మిగిలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయ్
- లీకేజీ వ్యవహారంలో ఉన్నదంతా మీ మంత్రులే
- మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం నేటికీ అందలేదు
- రైతుల రూ.లక్ష రుణమాఫీ ఊసేలేదు
- బోనకల్, మధిర, ఎర్రుపాలెం క్యాంపు కార్యాలయాల ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు

3లో..

(మధిర/ఖమ్మం ప్రతినిధి–విజయం న్యూస్):

మాయమాటలు చెప్పడంలో సీఎం కేసీఆర్ సిద్ధహస్తుడని... మాటలతో గారడీ చేస్తూ... మభ్యపెడుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఆయన మూడోసారి కూడా అధికారం చేపడతామనే భ్రమలో అనేక కలలు కంటున్నారని... ఆ కలలు కల్లాలుగా మిగిలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాలను ఆయన శనివారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన

## తెలంగాణ సిరుల గని సింగరేణిని

7లో..

- బీజేపీ హఠావో సింగరేణి బచావో
- సింగరేణిని వేలం వేస్తే మహోద్యమం తప్పదు
- సింగరేణిని కాపాడుకుంటాం..మోడీకి గుణపాఠం చెపుతాం
- వేలం లేకుండా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలని మంత్రి పువ్వాడ డిమాండ్
- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో మహాధర్నా
- హాజరైన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ, ఎంపీలు, ప్రజాప్రతినిధులు



(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి–విజయం న్యూస్)

తెలంగాణ సిరుల గని సింగరేణి, ఆ సింగరేణిని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటీకరించి చేతులు దులుపుకోవాలన్న కుట్రలకు పాల్పడుతోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. తాజాగా సింగరేణిలోని మరోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొత్తగూడెం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఇల్లెందు బరిలో 'యాకన్న'



**(తమ్మిశెట్టి, ఇల్లెందు-విజయం):**

ఎస్టీ రిజ్వరేషన్ కల్గిన ఇల్లెందు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన హరిప్రియనాయక్ టీఆర్ఎస్ అభ్యర్థిపై విజయం సాధించి, ఆ తరువాత రాజకీయ మార్పుల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీలో చేరగా, కాంగ్రెస్ పార్టీకి ఆ స్థానం ఖాళీ అయ్యింది.. దీంతో ఇల్లెందు నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు బరిలో నిలిచేందుకు ఆరాటపడుతున్నారు.. ఇప్పటికే చీమల వెంకటేశ్వర్లు, డాక్టర్ రవి లాంటి వారితో పాటు యువ నాయకులు కూడా ఇల్లెందు బరిలో నిలిచేందుకు కసరత్తు చేస్తున్నారు. సేవకార్యక్రమాల పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. పార్టీలోని పెద్దల ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. అందులో భాగంగానే ఇల్లెందు నుంచి యువ నాయకుడు పెండకట్ల యాకయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచేందుకు రేసులోకి వచ్చారు. సీతక్క ఆశీస్సులతో ఆయన పార్టీ టిక్కెట్ దక్కించుకునేందుకు ప్రయత్నంలో నిమగ్నమైయ్యారు. యువ నాయకుడు.. స్నేహశీలి.. అందరికీ సుపరిచితుడు.. సేవారంగంలో రాణిస్తున్న వ్యక్తి పెండకట్ల యాకయ్య రోజురోజుకు ప్రజలలో ఆదరణ పొందుతున్నాడు. కాంగ్రెస్ పార్టీలో చేరి స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. కరోనా సమయం నుంచి ఇప్పటివరకు సేవాస్ఫూర్తిని చాటుకున్నాడు. కాంగ్రెస్ బరిలో నిలిచేందుకు గత ఐదు సంవత్సరాలుగా పోటీ పడుతున్నాడు .ఈసారి పెండకట్ల యాకయ్యకే టికెట్ వస్తుందని ఆ పార్టీ వర్గాలు ద్వారా సమాచారం ఎందుకంటే సీతక్క, రేవంత్ రెడ్డిలపైనే ఆధారపడి గ్రౌండ్ వర్క్ చేస్తున్నాడు .ఇటీవల రాహుల్ జో డో యాత్ర లో భరోసా కల్పించారు. దీంతో ఆయనకు ఊహించని ఉత్సాహం కలిగింది .నియోజకవర్గ వ్యాప్తంగా యువకులను పెద్దలను మహిళలను కలిసి సమస్యలపై చర్చిస్తున్నాడు. ఆయన ఒక సాధారణ యువకుడు పార్టీ కార్యక్రమాలకు అంకితం అవుతారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇన్ని రోజులు పనిచేశాడు .కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అనేక చర్యలు చేపట్టాడు. అదేవిధంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మనలో పొందుతున్నాడు. గత ఐదు సంవత్సరాల నుంచి సీతక్క, రేవంత్ రెడ్డి వెంట ఫాలో అవుతున్నాడు. యువ నాయకుడు చూసినవారు ఉత్సాహం సేవా కార్యక్రమాలు ఉండడంతో ప్రోత్సహిస్తూ .స్వయంగా వస్తున్నాడు. సీతక్కకు ప్రధాన అనుచరుడు బంధువు కావడంతో ఇల్లందు నియోజక వర్గం కాంగ్రెస్ టికెట్ పెండకట్ల యాకయ్య కె ఖాయం అవుతుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. అనేకమంది పోటీపడుతున్న యువకుడికే ప్రాధాన్యత ఇవ్వాలని రాహుల్ నిర్దేశించినట్లు తెలుస్తుంది .ఇటీవల రేవంత్ ,సీతక్కలను కలిసి తన గ్రౌండ్ వర్క్ ను వారికి వెల్లడించారు. రాహుల్ యాత్రకు హాజరుకావాలని వారి సూచించారు. వారి సూచన మేరకు జోడయాత్రలో పాల్గొని రాహుల్ కు పరిచయం అయ్యారు రేవంత్, సితక్కలే పరిచయం చేసినట్లు సమాచారం పార్టీని బలోపేతం చేయాలని రాహుల్ యాకయ్యను ఆదేశించినట్లు తెలుస్తోంది.



## నిండు ప్రాణాన్ని కాపాడిన యాకయ్య

కాకతీయ నగర్ కు చెందిన కొండముల కృష్ణ బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. మానవ దృక్పథంతో ములుగు ఎమ్మెల్యే సీతక్క తో మాట్లాడి 1,50,000 ఎల్ ఓ సి చెక్కును అందజేశాడు .ఈ పరిణామం పట్ల ఏరియా వాసు లంతా హర్షాభిరేఖలు తెలియజేస్తున్నారు. ఇలా నియోజవర్గ వ్యాప్తంగా చాలామందికి సహాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో ముందు వరుసలో ఉన్నాడు. దీంతో కచ్చితంగా పోటీ చేసి విజయం సాధించేందుకు సిద్ధమైయ్యారు. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్తున్న యాక య్యకు టిక్కెట్ వస్తుందా..? రాదా..? వేచి చూడాల్సిందే..?

## కాంగ్రెస్ ఇల్లందుకు కంచుకోట

కాంగ్రెస్ పార్టీ ఇల్లందుకు కంచుకోట కోరం కనకయ్య, హరిప్రియలు కాంగ్రెస్ నుంచి గెలిచి టిఆర్ఎస్ కు వెళ్లారు. ఎందుకంటే బలమైన ఓటు బ్యాంకు కాంగ్రెస్కు ఉంది .ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలిస్తే కాంగ్రెస్కే ప్రజలు మొగ్గుచూపుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీని వారు యువకులకే ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ రాజకీయ పెద్దలు అధిష్టానం వద్ద దిశ నిర్దేశం చేస్తున్నారు.యువకుల పేర్లను పరిశీలిస్తే అందులో పెండకట్ల యాకయ్య పేరు ముందునట్లు తెలుస్తుంది. రాజకీయ అనుభవం సేవకుని అదేవిధంగా పార్టీ కోసం కష్టపడడం ఉండడం వల్ల ఆయనకు కాంగ్రెస్ టికెట్ దక్కి అవకాశం ఉందని తెలుస్తుంది. ఇప్పటికే పలువురు తనకే టికెట్ రావాలని కాంగ్రెస్ కార్యక్రమాలు పాల్గొన్నారు. అయినప్పటికీ యాకయ్య కె ముగ్గు చూపే విధంగా అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి .ములుగు ఎమ్మెల్యే సీతక్క రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి యాకయ్యకే ముగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే అతి తక్కువ వయసున్న కాంగ్రెస్ అభ్యర్థిగా వెలుగులోకి రానుంది. ఈ విషయంపై పెండకట్ల యాకయ్యను దిశా వివరణ అడగగా అధిష్టానం సూచన మేరకు పని చేస్తానని స్పష్టం చేశారు. అవకాశం ఇస్తే బరిలో నిల్చుని విజయం సాధిస్తానన్నాడు. సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి ఉంటుందన్నారు. తనకు పేదరికం సమస్య తెలుసు అన్నారు. ఆ సమస్య నుంచి గట్టెక్కించడమే తన లక్ష్యమని తెలిపారు.



# అందరూ సుఖసంతోషాలతో వుండాలి..

**మస్జిద్-ఏ- మొహమ్మదియాలో ఎంఏ కలీం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

**రంజాన్ ఇఫ్తార్ విందులో నిరుపేద ముస్లిం సోదరీమణులకు రంజాన్ కిట్స్, చీరలు పంపిణీ..**

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

అభయ హాస్పటల్ సీఈఓ డాక్టర ఏంఏ కరీమ్ అద్వర్యంలో ఖమ్మం నగరంలోని 11వ డివిజన్ లోని మజీద్-ఎ-మహమ్మదీయ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఖజ్జూరాలు, ఫ్రూట్స్ తినిపించి ఉపవాస విరమణ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ పాల్గొని అనంతరం నమాజ్‌ను ఆచరించి, దువా చేశారు. ఈసందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ. ఖమ్మం ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో వెలసిల్లాలని, ఖమ్మం ప్రజలబాగు కోసమే తాను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నానని, ఉంటానని పేర్కొన్నారు. ఈపవిత్ర రంజాన్ మాసంలో ఖమ్మం ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో వుండాలని అల్లాను వేడుకోవడం జరిగిందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. అనంతరం డాక్టర్ ఎంఏ కరీమ్ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఇఫ్తార్, కార్యక్రమంలో భాగంగా నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్ మరియు నిరుపేద ముస్లిం మహిళలకు చీరలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఫ్తిలు మౌలానా సయ్యద్ అహ్మద్ కాశ్మీ, అబ్దుల్ ముజీబ్, అబ్దుల్ హమీద్, బీఆర్ఎస్ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు, సయ్యద్ ఫరీద్ ఖాద్రీ, శంషుద్దీన్, ఇషాక్, శాధిఖానా బాద్యులు సలీమ్ అహ్మద్, మజీద్, మహమ్మద్ ఫసియుద్దీన్, జానిమియా, కోశాధికారి గౌస్ పాషా, సెక్రటరీ జానీమియా, కెసిఆర్ టవర్స్ రెహమాన్, జర్నలిస్టు జానీ, మహమ్మద్ ఎజాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




**(ఖమ్మం-విజయం న్యూస్)**

బిశ్వాస్ కమిటీ ప్రకారం వెంటనే 1.91లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రిలీజ్ చేయాలి - తుంపాల కృష్ణమోహన్ వైయస్సార్ తెలంగాణ పార్టీ టీ - సేవ్ లో బాగంగా ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు అనంతరం జిల్లేపల్లి సైదులు నిమ్మరసం ఇచ్చి విరవింపచేశారు . ఈ సందర్భంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ నిరుద్యోగులు, విద్యార్థుల పట్ల బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం చూపుతున్న కక్షపూరిత వైఖరి పట్ల వైయస్సార్ తెలంగాణ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టిందని అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల ఏర్పాటు చేసిన టీ-సేవ్ (తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వేకెన్సీస్ ఎంప్లాయిమెంట్) పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరురుగుతున్న టీ - సేవ్ పిలుపును అందుకొని నిరుద్యోగులు విద్యార్థులు పాల్గొని బిఆర్ఎస్ రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన గా ముందుకు కదిలారన్నారు . టిఎస్పిఎస్ బోర్డును ప్రక్షాళన చేయాలని, పేపర్లు బయటకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు . టిఎస్పిఎస్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి టిఎస్పిఎస్ ప్రశ్నాపత్రాల కుంభకోణంలో దోషులను కఠినంగా శిక్షించి పరీక్షలు తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3016 నిరుద్యోగ భృతి చెల్లించాలి అలాగే ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించి, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించి పేద విద్యార్థులపై భారం పడకుండా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలి యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తా అని మాయమాటలు చెప్పిన కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలి మరియు తెలంగాణ ఆశాజ్యోతి గా షర్మిల అక్క ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వం చూపుతున్న వివక్షా ను ఎండకడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మద్రి శ్రీనివాస్, గణపవరపు సురేష్, రావుల గంగరాజు, వెంకట లాలయ్య, అరుణ, లావణ్య, రాజవర్ధనరెడ్డి, గంగరాజు, ఉదయకుమార్, పాషా, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, సురేష్, గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఏప్రిల్ 8 (విజయం న్యూస్):**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని మంగళవారం 11న జరగనున్న ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శనివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు, ఈ సమ్మేళనానికి పది నుంచి 15000 మంది హాజరవుతారని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు, ఈ సభకు మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ముఖ్య నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు వార్డు కౌన్సిలర్లు చాంద్ బాషా, మందపాటి రవీంద్రారెడ్డి, గోగులముడి బాలాజీ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాటల మరాఠీ కేసీఆర్..!



**మొదటి పేజీ తరువాయి..**

నాటి నుంచి నేటి వరకు సీఎం కేసీఆర్ చేసిన అన్ని వ్యవహారాలను కొత్తగూడెంలో ఆదివారం జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రస్తావిస్తానన్నారు. ఆయన కథేంది... చరిత్రేంది... అనేది ఆధారాలతో సహా సభలో మాట్లాడుతానని తెలిపారు. మధిర నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పర్యటించినప్పుడు పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులకు ఎకరానికి రూ.10వేల పరిహారం ఇస్తానన్నారని తెలిపారు. పక్షం రోజులు గడుస్తున్నా నేటికి ఆ పరిహారం ఏ ఒక్క రైతు సోదరునికి అందలేదని విమర్శించారు. రైతుల రూ. లక్ష రుణమాఫీ ఊసే లేదని ఎద్దేవా చేశారు. లీకేజీ వ్యవహారంలో ఉన్నదంతా బీఆర్ఎస్ పార్టీ మంత్రులేనని... సిట్ వారి చుట్టమేనని విమర్శించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతోనే ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో శీనన్న క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పదవి ఉన్న నాడు విర్రవిగలేదని లేని నాడు కుంగిపోలేదని తెలిపారు. నాడు నేడు ఒకేలా ఉంటున్నానని పేర్కొన్నారు. ప్రజల ఆదరాభిమానాలే తనకు ముఖ్యమన్నారు. తనతో పాటు తన వెంట నడిచే నాయకులందరికీ ప్రజల ఆశీస్సులు కావాలని కోరారు.

**- బైక్ ర్యాలీకి విశేష స్పందన**

పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సం సందర్భంగా మధిర నియోజకవర్గంలో శీనన్న అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో శీనన్న అభిమానులు బైక్ ర్యాలీలో పాల్గొని శీనన్నపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి ముందు బోనకల్ మండలంలోని జానకీపురంలో అంబేద్కర్, బాబు జగజ్జీవనరాం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.




# ఒలంపియాడ్‌లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం, ఏప్రిల్ 8(విజయం న్యూస్)**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్నేషనల్ ఎస్ఓఎఫ్ సంస్థ గోల్డ్ మెడల్స్ ను పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆద్య, జయదీప్ వర్మ, శతాన్సు, సహస్ర, అభయ్ కృష్ణ, నిరూప, సుదేక్ష, జస్విన్, సన్వి, నిహాల్ తేజ్, హుమేరా అప్స, అభిరాం రెడ్డి, యశస్విని, నితిక, యోగాన్స్, పునర్వి హస్వికారావు, కార్తికేయ రెడ్డి, మోహిత్ దన్వి, కుందనికా, సాయి మిదినిష్ లు సాధించారు. 25 మందికి ఇంటర్నేషనల్ మెడల్స్, నలుగురికి జోనల్ లెవెల్ టాపర్ మెడల్స్, 78 మందికి జోనల్ లెవెల్ డిస్టింక్షన్ మెడల్స్, 50 మందికి స్కూల్ లెవెల్ ఎక్సలెన్సీ గోల్డ్ మెడల్స్,లను పాఠశాల విద్యార్థులు సొంతం చేసుకున్నారు. వివిధ ఒలంపియాడ్ టెస్ట్‌లలో మెడల్స్ అందుకున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య , పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య , ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

# నేటి నుంచి ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ పర్యటన

## ఖమ్మం త్రీ టౌన్, నేలకొండపల్లి ఆత్మీయ సమావేశాలకు నామ హాజరు

**ఖమ్మం, ఏప్రిల్ 8(విజయం న్యూస్):**

బిఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు ఈనెల 9వ తేదీ నుంచి ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తారు. ఈ సందర్భంగా పలు నియోజక వర్గాల్లో జరిగే పార్టీ ఆత్మీయ సమావేశాల్లో నామ పాల్గొంటారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.ఆదివారం నేలకొండపల్లి, ఖమ్మంలో జరిగే పార్టీ ఆత్మీయ సమావేశాల్లో నామ పాల్గొంటారు. అనంతరం కొత్తగూడెంలో పర్యటించి పలు కుటుంబాలను పరా మర్శిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభి లాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.



ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



## బదిలీ వైద్య సిబ్బందికి ఘన సన్మానం

**తల్లాడ ఏప్రిల్ 08 (విజయం న్యూస్)**

తల్లాడ వైద్యశాల నందు వైద్యాధికారులుగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన డాక్టర్ నవ్య కాంత్, జ్యోతి, గీతా భవానీలను ప్రస్తుత వైద్యాధికారి రత్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో ఘనంగా సన్మానించారు. అనంతరం వైద్యాధికారి సీతారాం మాట్లాడుతూ నవ్య కాంత్,జ్యోతి లు కోవిడ్ సమయంలో ప్రజలకు అందించిన సేవలు గురించి కొనియాడారు. వైద్యశాలలో 64 కాన్పులు చేసి జిల్లా స్థాయిలో కలెక్టర్ చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్నారు. అనంతరం నవ్య కాంత్, జ్యోతి లు మాట్లాడుతూ వైద్య సిబ్బంది మండల స్థాయి అధికారులు ఉద్యోగులు పత్రిక విలేకరులు అందరు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించారని వారి సహకారం జీవితంలో మర్చిపోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అల్తాఫ్, సిహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి, వసంతకుమారి, రవి, కృష్ణ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

**సత్తుపల్లి ఏప్రిల్ 8 (విజయం న్యూస్):**

అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని శనివారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఆ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు, వివిధ వర్గాల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అగ్నిమాపక యంత్రాలు, ఫైరు బుల్లెట్టు, ఫైర్ పరికరాలతో అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలైన వారికి చంద్రశేఖర్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు ,సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బొజ్జ మృతి కార్మిక లోకానికి తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజ్ అయోధ్య

**మణుగూరు ఏప్రిల్ 8 (విజయం న్యూస్)**



శ్రీకాళహస్తిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన అశ్వాపురం ఏఐటీయూసీ నాయకుడు సీనియర్ తాపీ మేస్త్రి బొజ్జ కోటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమట వెంకటేశ్వరరావు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సైరెడ్డి పుల్లారెడ్డి. అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనే సురేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ సిపిఐ అశ్వాపుర మండల సహాయ కార్యదర్శి దంతాల జగదీష్. మేలాపుర సురేందర్ రెడ్డి. రాయపూడి రాజేష్. ఈనపేల్లి పవన్ సాయి. ముత్తిపోయిన వెంకటేశ్వర్లు అక్కినపల్లి నాగేంద్రబాబు. ముద్దుశెట్టి నరసింహారావు. నాగేశ్వరరావు. ప్రజాసంఘాల నాయకులు. సర్వ కృష్ణ చుంచు వీరాలు పశల ప్రభాకర్. భాగతపు సతీష్, బోళ్ల రమణయ్య, వీరబోయిన జయంతి, అచ్చమ్మ, తదితరులు పాల్గొని నివాళులర్పించారు,

# హైదరాబాద్ కదిలిన బీజేపీ నేతలు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయత్నం నరేంద్ర మోడీ గారు 12 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా, ఖమ్మం జిల్లా నుండి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో జండా ఊపి ర్యాలీని ప్రారంభించి వందలాది వాహనాలతో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ వేలకోట్ల రూపాయల కేటాయించి ప్రారంభోత్సవాలు చేసేందుకు హైదరాబాద్ రావడం చాలా సంతోషంగా ఉందని, ఖమ్మం దేవరపల్లి నేషనల్ హైవేస్ కి నిధులు కేటాయించి ఖమ్మం జిల్లాను కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న అందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు, ఇప్పటికే ఖమ్మం సూర్యాపేట నేషనల్ హైవే పూర్తి చేయటం, మరియు ఖమ్మం కోదాడ రోడ్డు పనులు సరవేగంగా జరగటం, త్వరలో ఖమ్మం కొరివి రోడ్డు పనులు ప్రారంభోత్సవం కావడం, ఇప్పుడు ఖమ్మం టు దేవరపల్లి కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఖమ్మం జిల్లాని నలువైపులా నేషనల్ హైవేస్ తో ప్రయాణాన్ని సులభతరం చేసిన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపేందుకు హైదరాబాద్ వెళుతున్నట్లు తెలియజేశారు, బండి సంజయ్ కుమార్ ని అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రాన నాయకులు కార్యకర్తలు భయపడరని ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్యామ్ రాథోడ్, రుద్ర ప్రదీప్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు గారు, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, సత్తుపల్లి అసెంబ్లీ కన్వీనర్ వీరంరాజు, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు, బోయినపల్లి చంద్రశేఖర్, గుగులోతు నాగేశ్వరరావు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలి వెళ్ళటం జరిగింది

# కూసుమంచి ఉన్నత పాఠశాలకు పూర్వవిద్యార్థుల చేయూత

**(కూసుమంచి-విజయం న్యూస్)**



తాము చదువుకున్న పాఠశాలకు చేయూత నిచ్చేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. శనివారం రావిచెట్టు తండాకు చెందిన పూర్వ విద్యార్థులు అన్నదమ్ములు తేజావత్ వెంకట్రామ్ ఈఈ (ఇరిగేషన్), భద్రు (రైల్వే డివిజనల్ మేనేజర్), తేజ (సాఫ్ట్ వేర్ ఇంజనీర్ లండన్) శనివారం కుటుంబ సమేతంగా కూసుమంచి ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజుల్లో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు . వారు మాట్లాడూతూ..తాము తాము చదువుకున్న రోజుల్లో ఇన్ని అవకాశాలు లేవని ఇప్పుడున్న అవకాశాలను వినియోగించుకోని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. హాస్టల్ ఉండి పురుగుల అన్నం కూడా తిని కష్టపడి చదువుకున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబం నుంచి ఈ స్థాయి వచ్చామని వివరించారు. ఎటువంటి ప్రోత్సాహం లేకున్నా విజయం సాధించామన్నారు. పదో తరగతిలో ఫెయిల్ అయినా కూడా రెట్టించిన ఉత్సాహంతో చదివి ఈ స్థాయికి చేరామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివినా కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చు అనే దానికి తామే నిదర్శనమన్నారు. విద్యార్థుల కోసం పాఠశాలలో 10 కంప్యూటర్లతో లాబ్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థులు పాఠశాల తరుపున విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అంకమ్మ జాతర మహా అన్నదాన కార్యక్రమం

## ప్రారంభించిన జడ్పిటిసి ప్రమీల,ఎస్సై సురేష్

**తల్లాడ ఏప్రిల్ 08 (విజయం న్యూస్):**



తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరుణాళ్ళ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు శనివారం కూడా దాతల సహకారంతో భారి అన్నదాన కార్యక్రమంచేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి తల్లాడ జెడ్పిటిసి దిరిశాల ప్రమీల ఎస్సై సురేష్ లు హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంకమ్మ తిరుణాళ్ళ ఇంత వైభవంగా నిర్వహించిన నిర్వాకులును ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమానికి మమ్మల్ని ఆహ్వానించి అమ్మవారి కృపకు పాత్రులుగా చేసిన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు.జాతర కార్యక్రమాలలో భాగంగా శనివారం జడ్పిటిసి దిరిశాల ప్రమీల అమ్మవార్లకు బోనాలు ఎత్తి ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంకమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, దొడ్డ చిన్నశ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, కోవెలకృష్ణయ్య, దిరిశాల శ్రీనివాసరావు, దిరిశాల వెంకటయ్య, దుగ్గినేని సత్యనారాయణ, రాయపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నల్లజెండాలతో రాస్తారోకో

**సత్తుపల్లి ఏప్రిల్ 8 (విజయం న్యూస్):**



స్థానిక సత్తుపల్లి సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రంలో మోడీ పర్యటన ను నిరసిస్తూ పాత సెంటర్లో నల్లజెండాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకో నిర్వహించారు,. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ, మోడీ అధికారంలో వచ్చిన తర్వాత విభజన హామీలను అమలు చేయడంలో పూర్తిగా మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు తెలంగాణకు రావలసిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని వాటి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బయ్యారం హుక్కు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల చవితి తల్లి ప్రేమ చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలని అదేవిధంగా సింగరేణి బొగ్గు గనుల్లో లో విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చి గనుల ను ప్రైవేటీకరణ చేసే కుట్రను విడనాడాలని అన్నారు తెలంగాణ కు రావలసిన నిధులను ఇవ్వటం లో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు అంతేకాకుండా ఇవాళ ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు బలాయిస్తూ ప్రశ్నించే గొంతుకులు నోరు నొక్కేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇవన్నీ చేయటంలో విఫలం అయిన నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటన పర్యటించే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు, కార్యక్రమంలో కొలిక పోగు సర్వేశ్వరరావు, బాజీ ,వలి, వెంకటేశ్వరావు, నబి, సైదా, నాగుల్ మీరా, శ్రీనివాస్ ,రమేష్ ,కుమార్, చంద్రం, భాష, జిలాని ,బాబు, కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడ బస్టాండ్‌లో ఫ్రిజ్‌ను ప్రారంభించిన ఎస్సై సురేష్, డిఎం దేవదానం

**తల్లాడ ఏప్రిల్ 08 (విజయం న్యూస్):**

వేసవికాలం నేపథ్యంలో తల్లాడ బస్టాండ్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన చల్లని తాగునీరు (ప్రీజ్ ను) తల్లాడ ఎస్సై సురేష్, మధిర డిపో మేనేజర్ దేవదానం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దేవదానం మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ చైర్మన్ సజ్జనర్ ఆదేశాల మేరకు ప్రతి బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం వేసవికాలంలో ప్రీజ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రయాణికులు కూర్చునేందుకు ఏయిర్ కుర్చీలు, ఫ్యాన్లు తో పాటు మరుగుదొడ్లు వినియోగించేందుకు ఉచిత సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఫ్రిజ్ ను ఏర్పాటు చేసిన ఆర్టీసీ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.



## సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర

**సత్తుపల్లి ఏప్రిల్ 8 (విజయం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైటర్ బస్తి నందుగల పార్టీ జిల్లా కార్యాలయం నందు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయబోనని కళ్ళు బొల్లి మాటలు చెప్పి గనులను వేలం, ప్రవేటీకరణను నిరసిస్తూ బొగ్గు గాని ప్రాంతాలలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్న కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి నుండి వందల కార్లతో మహాధర్నా ప్రాంగణానికి ర్యాలీగా వెళ్ళి సంఘీభావం తెలిపి ధర్నాలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు కల్లూరు పెనుబల్లి తల్లాడ మండలాల ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు ముఖ్య టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలి



**మణుగూరు ఏప్రిల్ 8(విజయం న్యూస్)**

సింగరేణి పొరుగు సేవల కార్మికులకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని కోరుతూ ఐఎఫ్ టీ యు ఆధ్వర్యంలో ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్ కి శనివారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు ఏ మంగీ లాల్ మాట్లాడారు. ఈ సంవత్సరం వేసవి నేపథ్యంలో సింగరేణి ఉద్యోగులతో పాటు పొరుగు సేవల కార్మికులు అనగా ఏరియాలోని అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులు, ఎస్ఎంఎస్ ప్లాంట్, మరియు ప్రైవేటు కన్వీనెన్స్ వాహన డ్రైవర్ల కు సింగరేణి ఆధ్వర్యంలో..అదేవిధంగా ఏరియాలో ఓబి వెలికితీత పనులు నిర్వహిస్తున్న దుర్గా మరియు మహాలక్ష్మి కంపెనీలలో పనిచేసిన ఓబి వర్కర్లకు కూడా మజ్జిగ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అలాగే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే సమయంలో అగ్ని ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ఉష్ణతాపాన్ని తట్టుకునే విధంగా కార్మికులలో అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా చేపట్టాలని ఓసి గనులలో క్షేత్రస్థాయిలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. అలాగే సెంట్రల్ జిఓ పెరిగిన వేతనాలకు సంబంధించి ఇంకా చెల్లించని విభాగాలకు ఏరియర్స్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు వి సామేలు, పి ప్రసాద్, పి నాగేశ్వరరావు, ఎస్ తిరుపతి రావు, ఎం మహర్షి, కే ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను గద్దె దించేంతవరకు పోరాటం: రామ్ నాయక్

**ఏన్కూరు, ఏప్రిల్ 8 (విజయం న్యూస్)**



నిరుద్యోగ యువత తో సీఎం కేసీఆర్ చెలగాటం వాడుతున్నాడని, కెసిఆర్ ను గద్దె దించేంతవరకు పోరాటాలను ఉదృతం చేస్తామని వైయస్సార్ టీ పి వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ ధర్మసోత్ రామ్ నాయక్ అన్నారు. శనివారం ఏన్కూరులో టి సేవ్‌లో భాగంగా నిరుద్యోగ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష 90 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లు వచ్చేంతవరకు పోరాటం నిరంతరం కొనసాగిస్తామని హెచ్చరించారు. టిఎస్ పి ఎస్ సీ పేపర్ లీకేజీలపై సిట్ తో కాకుండా సిబిఐతో ఎంక్వయిరీ చేపట్టాలని కోరారు. పేపర్ లీకేజీ తో నష్టపోయిన నిరుద్యోగ యువతకు మళ్లీ పరీక్షల కోసం సిద్ధం అయ్యేందుకు ఒక్కొక్కరికి రూ 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. రైతుబంధు పేరుతో రైతుల స్కీము లన్ని రద్దు చేసి రైతులను నిండా ముంచారని ఆరోపించారు. దళిత బందు పెద్ద స్కామని, అధికార పార్టీ నాయకులకు వరంగా మారిందని ఆలోచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పాసంగులపాటి రాఘవ, గుమ్మ వెంకటేశ్వర్లు, జకరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి మాధవరెడ్డి, బిఎన్ లాల్ ,ఇసనపల్లి మనోహర్, పురం నరసింహారావు, చందు పాల్గొన్నారు.



## మహా ధర్నాకు ఏన్కూర్ బిఆర్ఎస్ నాయకులు

**ఏన్కూరు,ఏప్రిల్ 8 (విజయం న్యూస్)**

బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహించిన మహాధర్నాలో ఏన్కూర్ మండల నాయకులు పాల్గొన్నారు. ప్రైవేటీకరణ అంశాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, భూక్యా బాలాజీ, కట్ట సత్యనారాయణ, బానోత్ శ్రీకాంత్ నాయక్, గుగులోత్ ప్రసాద్, ఈశ్వర్ నాయక్ వినోద్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు 'నామ ' ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు

**ఖమ్మం, ఏప్రిల్ 8(విజయం న్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని క్రైస్తవులందరికీ పవిత్రమైన ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈస్టర్ యేసుక్రీస్తు పునర్జన్మ ను సూచిస్తుందని,యేసుక్రీస్తు చనిపోయిన మూడో రోజు లేచినట్లు ,ఆ రోజును క్రైస్తవులు అత్యంత పవిత్రమైన ఈస్టర్ డే గా భావించి పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు. ధర్మం నశించిన రోజు దేవుడు ఏదో రూపంలో తిరిగి వస్తాడని చాటిదే ఈస్టర్ అన్నారు.



మానవాళి పాప ప్రక్షాళన, రక్షణ కోసం యేసుక్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చేయడాన్ని క్రైస్తవులు అత్యంత పవిత్రంగా భావించి, ఆరాధిస్తారని అన్నారు. ఈస్టర్ క్రైస్తవులకు అతి పెద్ద పండుగని అన్నారు.ఆయన బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు.యేసుక్రీస్తు ప్రభోదించిన శాంతి, అహింస,దయ, కరుణ,ప్రేమ ఎంతో ఆచరణీయమని నామ పేర్కొన్నారు.

# రామ జపం చేస్తారు..! దక్షిణ ఆయేద్యైన భద్రాచలంకు రైల్వే లైన్ వెయ్యలేరా..!

## ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి ఏప్రిల్ 8 (విజయం న్యూస్):**

రాముడి జపం చేస్తున్న బిజెపి పెద్దలు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం కు ఎందుకు రైల్వే లైన్ వేయటం లేదని సండ్ర భారత ప్రధాని నరేంద్ర మోడీని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్నది కుటుంబ పాలన కాదని ,వసుదైక కుటుంబ పాలనని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా కేసిఆర్ కుటుంబ సభ్యులను భారత ప్రధాని నరేంద్ర మోడీకి సండ్ర సూచించారు. శనివారం పట్టణ పరిధిలోని తుమ్మూరు రామారావు వీధిలో ఈనెల 11న జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వాన పతులను హనుమాన్ నగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు అందజేశారు. ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి అత్యధికంగా హాజరు కావాలని కోరారు. అన్ని వార్డుల నుంచి అందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా నుండి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,పార్లమెంటరీ పక్షనేత నామా నాగేశ్వరరావు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర ,బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు హాజరవుతున్నారని గత తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిని కరపత్రం ద్వారా ముద్రించటం జరిగిందని, ఉదయం 9 గంటల నుంచి 1:00 వరకు ఆత్మీయ సమ్మేళనం ఉంటుందన్నారు. పట్టణానికి రూ. 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించామని ,మిగిలిన రూ. 50కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యం అన్ని వర్గాల ప్రజలను సమ్మేళనం చేయడమే నన్నారు. హైదరాబాదులో జరిగిన బిజెపి ప్రధానమంత్రి సభ కేవలం కేసీఆర్ విమర్శించడానికి జరిగిందని ప్రజా సమస్యలను గాలికొదిలేసారని సండ్ర విమర్శించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పై అక్కసును వెళ్లగక్కుతున్నారని పలుమార్లు



కుటుంబ పాలన అంటున్న మీరు, మీ పాలిత రాష్ట్రాలలో కుటుంబ పాలన జరగడం లేదా అని ప్రశ్నించారు. తప్పుడు పద్ధతుల్లో అధికారంలోకి రావాలని చూస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణలోని అన్ని వనరులను దోచుకొని, తెలంగాణకు అన్యాయం చేస్తున్నది కేంద్ర ప్రభుత్వమన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పేర్లు మార్చి బిజెపి పాలిత రాష్ట్రాలలో కాఫీ కొట్ట లేదా అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఒక్కటైన చెప్పుకోదగిన పథకం ఉందా అని ఎద్దేవా చేశారు. ముందే భారత్ రైలును ఎన్నిసార్లు ప్రారంభిస్తారని, గేదెలు తగిలితే ముక్కలు అవుతున్న వందే భారత రైలు దేనికి సంకేతమన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని కెసిఆర్ నిర్మించి త్వరలోనే ప్రారంభిస్తున్నాడని, పార్లమెంటు భవనానికి దమ్ముంటే మీరు అంబేద్కర్ పేరు పెట్టగలరా అని అడిగారు. బడ్జెట్లో తెలంగాణకు మొండి చెయ్యి చూపించిన మీరా తెలంగాణపై మాట్లాడేదని, మీరు పథకాలు ఇస్తారంటే ఎవరు వద్దన్నారో ప్రజలకు తెలపాలన్నారు. 15 జాతీయ రహదారులు మీ దగ్గర పెండింగ్లో ఉన్నాయని, ఇప్పుడు జరుగుతున్న గ్రీన్ఫీల్డ్ హైవేకి సైతం తెలంగాణ ప్రభుత్వమే ల్యాండ్ సర్వే చేయించిందన్నారు. తెలంగాణ భారత దేశంలో భాగం కాదా అని ,ఎందుకు తెలంగాణపై కక్ష కట్టి వివక్ష చూపుతున్నారన్నారు. ఈనెల 11న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రజలకు ప్రతి ఒక్కటి వివరిస్తామని, పట్టణంలో జరిగిన అభివృద్ధి కేంద్రం తెలంగాణపై చూపుతున్న వివక్షతను కళ్ళకు కట్టినట్టు వివరించి ప్రజలను మేల్కొల్పి తెలంగాణలో బిజెపికి గట్టి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజల రాణి, వార్డ్ కౌన్సిలర్ నరుకుళ్ళ మమతశ్రీనివాసరావు, గ్రాండ్ మౌలాలి అద్దంకి అనిల్, చాంద్ పాషా, రఘు, అనిషా, అమరవరపు విజయనిర్మల, వల్లభనేని పవన్, వందనపు సత్యనారాయణ, గుండు ఉమా, ప్రతికంటి సత్యనారాయణ, బిసి నాయకుడు మరికంటి శ్రీను, సురేష్, రాజ్ కుమార్, తెలగారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని మోడీ గో బ్యాక్ గో బ్యాక్..

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను ఏవి నెరవేర్చని ప్రధాని మోడీ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడతామన్నారు ఇంతవరకు జరగలేదు . కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తామన్నారు ఇంతవరకు నిర్మాణం చేపట్టలేదు. ఇంతవరకు ఏదీ జాతీయ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టలేదు. విశాఖ ఉక్కు తెలుగు ప్రజల హక్కు. దీనిని ప్రైవేటీకన్న చేసే ప్రయత్నాలు. ఆలోచన విరమించుకోవాలి దేశ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికలను మానుకోవాలి ప్రజలందరికీ ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పాడు కేంద్ర ప్రభుత్వం 5 లక్షల సహకారం అందిస్తామన్నాడు ఇంతవరకు ఏదీ జరగలేదు ఈ తప్పుడు వాగ్దానాలు చేస్తున్న మోడీలి గో బ్యాక్ గో బ్యాక్.. ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ ప్రదర్శనలో లిఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి నన్నా నాగేశ్వరావు గారు మాట్లాడారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఎం సుబ్బారావు వాటి జిల్లా




కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణ్ వెంకటేశ్వరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఆర్ ప్రకాష్, దొంగల తిరుపతిరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యలి శ్రీనివాసరావు, టూ టౌన్ కార్యదర్శి సుదర్శన్, అర్బన్ కార్యదర్శి ఉపేందర్ 35 డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకటరావు, మహిళా నాయకురాలు మెరుగు రమణ, అమరావతి, భాగం అజిత, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బీజేపీని నివారించేందుకు సైనికులు కావాలి

**(కూసుమంచి -విజయ న్యూస్)**

కూసుమంచి సిపిఐ మండలసమితి సమావేశం గైగోళ్ళపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి భూక్య నరసింహ అధ్యక్షా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మూలాన హాజరైనారు. ఈ సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని నివారించడానికి సిపిఐ సిపిఎం ఈ రెండు పార్టీలు కలిసి పోరాడాలి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు చేయడం విఫలం చెందారు ఈ సమావేశానికి రాష్ట్ర గిరిజన సమైక్య అధ్యక్షులు కూసుమంచి మండల ఇన్చార్జ్ అజ్మీర రామ్మూర్తి మాట్లాడుతూ రేపు14 తారీకు జరగబోయే ఇంటింటికీ సిపిఐ ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ నాయకులు సంగుబత్తుల ఉపేందర్ రెడ్డి, బానోత్ రామూర్తి, మండల సహాయం కార్యదర్శి జిల్లా లింగయ్య, గ్రామశాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, పాడురాగచారి, దేవేదర్ రెడ్డి, జిల్లా శంకర్, నాగయ్య, సత్యం, వేంకటేష్, లాలు, రవీందర్, నాగు, మధు, సైదులు, సుంధర్, వీరయ్య, పాల్గొన్నారు.





### సత్తుపల్లి పట్టణంలోని మార్కెట్ మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మట్టా..

**సత్తుపల్లి ఏప్రిల్ 8 (విజయం న్యూస్):**

సత్తుపల్లి పట్టణం- మార్కెట్ మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న,ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకులు కమల్ పాషా, పైజుద్దీన్, రఫీ, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, వంగారి రాకేష్, ముస్తఫా, ముక్రమహుస్సేన్, రియాజ్, షాకీర్, శబద్దీన్, యూనిస్, రహీం, ఆబిద్, ఎం.డి ఫక్రుద్దీన్, అబ్దుల్ మాజిద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



### పది పరీక్షలను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 8(విజయం న్యూస్):**

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నగరంలోని జమ్మిబండ ప్రాంతంలో వున్న నారాయణ స్కూల్, జ్యోతి బాలమందిర్ హైస్కూలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న సరళిని ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్తోలోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, చీఫ్ సూపరింటెండెంట్ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. కిటికీలు, ప్రహారి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

# తెలంగాణ సిరుల గని సింగరేణిని

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ సింగరేణి ఒక కంపెనీ మాత్రమే కాదని.. తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారమని అన్నారు.ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలని కేంద్రానికి అనేకమార్లు విజ్ఞప్తి చేస్తున్న కేంద్రం మాత్రం కుట్రపూరితంగా గనుల వేలం ప్రక్రియను మరోసారి తెరపైకి తీసుకువచ్చిందని అజయ్ కుమార్ అన్నారు. ఇప్పటికే పలుమార్లు గనుల వేలం ప్రక్రియ ప్రయత్నం చేసిన ప్రైవేటు కంపెనీల నుంచి ఎలాంటి స్పందన రాలేదని, మరోవైపు ఇవే గనులని నేరుగా సింగరేణికి కేటాయించాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నామని కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటు సింగరేణి కార్మికులు తెలంగాణ ప్రజలు ఏకకంఠంతో సింగరేణి కోసం ప్రత్యేకంగా గనులు కేటాయించాలని కోరినా, పట్టించుకోకుండా మరోసారి సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణ పల్లి, పెన గడప గనుల వేలం కోసం మరోసారి నోటిఫికేషన్ కేంద్రం ఇచ్చిందన్నారు. మార్చి 29 నుంచి మే 30 వరకు ఈ గనులకు వేలం ప్రక్రియను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా సింగరేణికి నేరుగా బొగ్గు గనులను కేటాయించాలని మంత్రి పువ్వాడ డిమాండ్ చేశారు. తెలంగాణను దెబ్బ కొట్టాలన్న దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం పదేపదే సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలు కొనసాగిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికే సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను భారత రాష్ట్ర సమితి తరపున, అలాగే తెలంగాణ ప్రభుత్వం పక్షాన తీవ్రంగా వ్యతిరేకించామని మంత్రి పువ్వాడ అజయ్ గుర్తు చేశారు. ఈ మేరకు సింగరేణికి అవసరమైన బొగ్గు గనులను నేరుగా కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు గతంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తు చేశారు. అయితే ఇప్పటికే లాభాల్లో నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అమ్మేస్తున్న కేంద్ర ప్రభుత్వం సింగరేణిని కూడా తెగ నమ్మాలని కంకణం కట్టుకుందని మంత్రి అజయ్ ఆరోపించారు.  లాభాల బాటలో వున్న సింగరేణికి.. భవిష్యత్తులో బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల బాట పట్టించాలన్న కుతంత్రంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతుందని దుయ్యబట్టారు. పోరాటాల పురుటిగడ్డ అయిన తెలంగాణలో.. ఎట్టపరిస్థితుల్లోనూ కేంద్ర ప్రభుత్వ కుట్రలను అడ్డుకుని తీరుతామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ విషయంలో దాగుడుమూతలు ఆడుతున్న కేంద్ర ప్రభుత్వం పైకోమాట.. అంతర్గతంగా లోపలో కుట్రకు తెర లేపుతుందని అన్నారు.న మరోసారి రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీ తెలంగాణకు ఏమి చేశారు అని దుయ్యబట్టారు. అటు ఉత్పత్తిలోనూ, లాభాల్లోనూ, పిఎల్ఎఫ్ లోనూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న సింగరేణిని ప్రైవేటీకరించాల్సిన అవసరం ఏమొచ్చిందో చెప్పే దమ్ము కేంద్ర ప్రభుత్వంలోనే ఏ ఒక్కరికైనా ఉందా అని నిలదీశారు.సింగరేణి సంక్షోభంలోకి వెళితే దక్షిణ భారతదేశ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ కుప్పకూలుతుందనే సంగతి ప్రధానికి తెలియదా అని ప్రశ్నించారు.సింగరేణి ప్రైవేటీకరణ అనేది కేవలం ఆరు జిల్లాల సమస్య కాదని, సమస్త తెలంగాణ అంశమని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని దెబ్బతీసే భారీ కుట్రలో భాగంగానే ఇది జరుగుతోంది మంత్రి పువ్వాడ చెప్పారు. రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసిఆర్ గారి సంకల్పాన్ని ఎలాగైనా దెబ్బతీయాలన్న కేంద్రం కుట్ర ఇందులో దాగి ఉందని మండిపడ్డారు. బోర్లపై ఆధారపడ్డ అన్నదాతల బతుకులు మళ్లీ బోర్లాపడేలా చేయాలన్నదే బీజేపీ దురుద్దేశమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గుర్తింపు, గౌరవాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఓర్వలేకపోతోందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తామని... మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు. గతంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సింగరేణి నుంచే ఉవ్వెత్తున ఎగిసి గమ్యాన్ని ముద్దాడిందన్నారు. ఈ సారి పురుడుపోసుకునే మహెూద్యమంతో.. కేంద్ర ప్రభుత్వం కుప్పకూలక తప్పదని మంత్రి పువ్వాడ అజయ్ హెచ్చరించారు.







## తెలంగాణ సిరుల గని సింగరేణిని వేలం వేస్తే మహెూద్యమం తప్పదు: రేగా కాంతారావు

తెలంగాణకు సింగరేణి ఒక ఆర్థిక, సామాజిక జీవనాడిలాంటిదని, కేంద్రం బొగ్గు గనులను ప్రైవేటీకరణ కుట్రలకు తెర లేపిందని, ఖమ్మం జిల్లా సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణ్‌పల్లి, పెనగడప గనులకు మరోసారి వేలంకు నోటిఫికేషన్ వేసిందని అయా ప్రక్రియలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో మహెూద్యమం చేపడతామని ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు  హెచ్చరించారు. తెలంగాణకు సిరుల గని అయిన మన బొగ్గు గనులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా బొగ్గు గనుల ద్వారా విద్యుత్ ను ఉత్పత్తి చేసుకుని, ప్రజల ప్రయోజనాలు, వ్యవసాయం కోసం రైతులకు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు.

## సింగరేణి మనకు దూరం చేసే కుట్ర జరుగుతోంది: గాయత్రి రవి

దాదాపు 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి ఎన్నో లక్షల మందికి ఉపాధిని కల్పించిందని, రోడ్లు, విద్యాలయాలు, ఆసుపత్రులు ఏర్పాటు చేసి మనకు అశ్రమాన్ని కల్పించిందన్నారు. నేడు కేంద్రం అనాలోచిత నిర్ణయం వల్ల సింగరేణిని మనకు దూరం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుంది అని కేంద్ర ప్రభుత్వం పై రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి ధ్వజమెత్తారు. సింగరేణిని ప్రైవేటీకరిస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుందని, బొగ్గు గనుల్లో వచ్చే లాభాలను పంచే సంస్థ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతారని, వారసత్వ ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, నియామకాల్లో రిజర్వేషన్లు, బోనస్‌లు, అలవెన్సులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు రద్దవుతయన్నారు..సింగరేణి ఉద్యోగులకు అత్యధిక బోనస్ ఇచ్చిన ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో మిగిలిపోయాడని, ఇది సహించలేని కేంద్రం దాని అంతమొందించాలని కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుంది అని విమర్శించారు.



## ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామ రక్షగా నిలబడటం వల్లనే సింగరేణి మిగిలింది : సండ్ర

ముఖ్యమంత్రి కేసీఅర్ శ్రీరామ రక్షగా ఉన్నాడు కాబట్టే ఇప్పటిదాకా సింగరేణి ఇంకా మిగిలి ఉందని లేకపోతే దాన్ని ఇప్పటికే కార్పొరేట్ లకు దరాదత్తం చేసి ఉండేవారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. సింగరేణి నీ ప్రైవేటీరణ చేయమని చెప్పి మళ్ళీ గనులకు వేలంకు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. సింగరేణి ఏ విధంగా ప్రైవేటు పరం చేస్తారో మేము కూడా చూస్తామన్నారు. ప్రతి ఏడాది లాభాలలో ఉన్న సింగరేణిని లాభాల బాట పట్టకుండా కుట్రలతోనే సమర్థవంతమైన అధికారులను తప్పిస్తారాని తప్పించేందుకు కేంద్రం కుట్రలు చేస్తారని అన్నారు. విదేశాలకు ముందు మోడీ వెళతారు ఆ తరువాత అదాని వారి వెనకాల పోతారని, నీ స్నేహితులైన ఆదానికి ప్రభుత్వ సంస్థలను బంగారు పళ్లెంలో పలహారంలా పెడతావని, కేవలం వాళ్లకు మేలు చేసేందుకే ప్రభుత్వ అసుతులను, ప్రభుత్వ సంస్థలను అమ్మి వారికి లాభం చేకూర్చడం సిగ్గుచేటన్నారు. సింగరేణి సంస్థను నష్టాల్లోకి  పంపాలని కేంద్ర ప్రభుత్వం ముఖ్యఉద్దేశం అని అన్నారు.. సింగరేణి తెలంగాణ ప్రజల హక్కు.. ఇది ప్రజల హక్కు అని స్పష్టం చేశారు. దీన్నీ అమ్మాలని చూస్తే తెలంగాణ సమాజం గుండెల్లో రగులుతున్న అగ్నిని మీరు చూడల్సి వస్తుందని హెచ్చరించారు. వందే భారత్ రైళ్ళను ఇప్పటికే 10సార్లకు పైగా ప్రధాని మోడీ ప్రారంభించారని, ఒకే రైలును ఎన్ని సార్లు ప్రారంభిస్తారని ప్రశ్నించారు.సింగరేణి వేలం విషయంపై కేంద్రం వెనకి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తామని, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసీఅర్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ నేతృత్వంలో మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వనమ వెంకటేశ్వరరావు,సండ్ర వెంకటవీరయ్య,కందాల ఉపేంద్ర రెడ్డి, మెచ్చ నాగేశ్వరరావు,బాణోత్ హరిప్రియ, లావుడ్యా రాములు నాయక్,ఎమ్మెల్సీ తాత మధు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిసిసిబి డిసిఎంఎస్ చైర్మన్ లు నాగభూషణం, శేషగిరిరావు,మాజీ ఎమ్మెల్సీ వెంకట్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్లు రాజేందర్, ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్లు వెంకటేశ్వరరావు, సీత మహాలక్ష్మి మరియు ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.